# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 48 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 09 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 48 09-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




ఏపీలో రూ. 80 వేల కోట్లతో


**పెట్రోలియం రిఫైనరీ కాంప్లెక్స్**

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి

2 లో..

## బంగాళాఖాతంలో..

# అల్పపీడనం



### 12 వరకు వర్షసూచన

**చెన్నై, ఏప్రిల్ 08 తెలుగురాష్ట్రం (ప్రతినిధి)**

ఉపరితల ఆవర్తనం కారణంగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి ఈ నెల 12 వరకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం చెన్నై ప్రాంతీయ కార్యాలయం వెల్లడించింది. ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని వున్న కొన్ని ప్రాంతాలో ఉపరితల ఆవర్తనం నెలకొనివుందని, ఇది బుధవారం

- తరువాయి 2లో..

## అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి

# నేడు శంకుస్థాపన

**బుధవారం ఉదయం**
**సీఎం కుటుంబసభ్యుల భూమి పూజ**
**వెలగపూడి సచివాలయం వెనక E9**
**రహదారి పక్కనే ఇంటి నిర్మాణం**
**చంద్రబాబు ఇంటి నిర్మాణంతో అమరావతికి**
**ఒక భరోసా**



**అమరావతి ఏప్రిల్ 08 తెలుగురాష్ట్రం (ప్రతినిధి)**

ఏపీ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతిల్లు నిర్మించుకోనున్నారు. రేపు (ఏప్రిల్ 9) శంకుస్థాపన జరగనుంది. రాజధాని ప్రాంతంలో సీఎం చంద్రబాబు నివాసం ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. వెలగుపూడి సచివాలయం వెనుక, ఈ9 రహదారి పక్కన కొంత భూమిని

- తరువాయి 2లో..

## అరకు ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా

# అభివృద్ధి చేస్తాం

### పవన్ కల్యాణ్



**దుంబ్రిగుడ, ఏప్రిల్ 08 తెలుగురాష్ట్రం (ప్రతినిధి)**

దుంబ్రిగుడ: కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హొంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. దుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు

- తరువాయి 2లో..

# పవన్ కుమారుడికి ప్రమాదం

## సింగపూర్ బయలుదేరిన డిప్యూటీ సీఎం

**అమరావతి ఏప్రిల్ 08 తెలుగురాష్ట్రం (ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు ప్రమాదం జరిగింది. సింగపూర్‌లోని ఓ స్కూల్లో మార్క్ శంకర్ చదువుకుంటున్నాడు. పాఠశాలలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు. బాబుకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులకు గురయ్యాడు. మార్క్ శంకర్‌కు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ మధ్యాహ్నంకు పర్యటన ముగించుకొని ప్రత్యేక విమానంలో సింగపూర్ బయల్దేరి వెళ్లారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్‌కు ఈ విషయం తెలియడంతో వెంటనే పర్యటన





నిలిపివేసి సింగపూర్ వెళ్లాలని అధికారులు, కూటమి నాయకులు సూచించారు. అరకు సమీపంలోని కురిడి గ్రామం

సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు మాట ఇచ్చానని, కాబట్టి ఆ గ్రామం వెళ్లి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకుంటానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు.

మన్యంలో మధ్యాహ్నం లోగా పర్యటన ముగించుకొని పవన్ కల్యాణ్ విశాఖపట్నం?? చేరుకుని అక్కడి నుంచి సింగపూర్ వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పవన్ కల్యాణ్‌తో పాటు మెగా కుటుంబ సభ్యులు కూడా సింగపూర్ వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. పవన్ కల్యాణ్‌కు మెగా కుటుంబ సభ్యులు ఫోన్ చేసి సింగపూర్‌లో ప్రస్తుత పరిస్థితిపై సమాచారం తెలుసుకుంటున్నారు. సింగపూర్ వైద్యులతో పవన్ కల్యాణ్, సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడి ఎప్పటికప్పుడు వివరాలు

- తరువాయి 2లో..

## కురబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం జగన్



**అనంతపురం, ఏప్రిల్ 08 తెలుగురాష్ట్రం (ప్రతినిధి)**

గత నెల మార్చి 30న పాపిరెడ్డి పల్లి లో లింగమయ్య అనే వైసీపీ కార్యకర్త హత్యకు గురైన విషయం తెలిసిందే . ఈ సందర్భంగా లింగమయ్య కుటుంబాన్ని మాజీ సీఎం జగన్ మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'లింగమయ్య హత్యతో రాష్ట్రం లో పరిస్థితులు అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతి భద్రతలు దిగజారాయి. చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టిన ఎంపీపీ ఎన్నికల్లోవైఎస్సార్‌సీపీ గెలిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు" అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ దిగజారి పోయాయని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ప్రజలను ఆందోళనకు గురి చేస్తుందని జగన్ మండిపడ్డారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకి బంగపాటు కలిగిందని జగన్ గుర్తు చేశారు. 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 స్థానాల్లో వైసీపీ గెలిచిందని అన్నారు.

ఎన్నికల్లో టీడీపీ కి బలం లేకున్నా ఎన్నికల్లో నిలిచి.. పోలీసులతో పాలన



కొనసాగిస్తున్నారని జగన్ మండిపడ్డారు. సీఎంగా అధికారంలో ఉన్నాననే అహంకారంతో అన్ని ఎన్నికల్లో గెలవాలనే దురుద్దేశంతో చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారని జగన్ ఆరోపించారు. అలాగే పాపిరెడ్డి పల్లి ఎంపీపీ ఎన్నికల సమయంలో పోలీసులను ఉపయోగించి ఎంపీటీసీలను భయభ్రాంతులకు గురి చేశారని స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కొడుకు బెదిరింపులకు గురి చేశారని జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**కార్యకర్తల అత్యుత్సాహం..**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అత్యుత్సాహం.. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇబ్బందికర పరిస్థితి తెచ్చిపెట్టింది. వైసీపీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్.. అనంతపురం జిల్లా రాప్తాడులో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌ను చూసేందుకు వైసీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలోనే కార్యకర్తలు వైఎస్ జగన్ హెలికాప్టర్‌పై పడటంతో.. జగన్ హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. హెలికాప్టర్ అద్దం పగిలిపోయింది. హెలికాప్టర్ డ్యామేజీ కావటంతో అదే హెలికాప్టర్‌లో బెంగళూరుకు వెళ్లడం ప్రమాదమని పైలెట్లు వైఎస్ జగన్‌కు సూచించినట్లు తెలిసింది. దీంతో వైఎస్ జగన్ రాప్తాడు నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి వెళ్లారు.



## మంగళగిరి రూపురేఖలు మార్చేస్తున్న మంత్రి లోకేష్

### -నేడు లోకేష్ చేతుల మీదుగా ఎస్ఎల్ఎన్ పార్క్ ప్రారంభం

**మంగళగిరి, ఏప్రిల్ 08 తెలుగురాష్ట్రం (ప్రతినిధి)**

ప్రజలు తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే .. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని ఎక్కువ నిధులు తీసుకువస్తానని ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేష్ చెప్పిన మాటలు కార్యరూపం దాలుస్తున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంత ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో వందకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న 3వేల మంది నిరుపేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యికోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమేనన్న మంత్రి నారా లోకేష్.. దేశంలోనే అన్ని రంగాల్లో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేయడంతో పాటు కల్యాణ మండపాల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్, భూగర్భ కరెంట్, భూగర్భ గ్యాస్ అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల అయిన వంద పడకల ఆసుపత్రికి ఈ నెల 13న శంకుస్థాపన చేసి ఏడాదిలో పూర్తి చేయనున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మనస్సు గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్క్(ఎస్ఎల్ఎన్ పార్క్)ను బుధవారం సాయంత్రం 5 గంటలకు మంత్రి

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## బెయిల్ నియమం! జైలు మినహాయింపు!!

**తీవ్రత లేని కేసుల్లో కూడా బెయిల్‌ని ట్రయల్ కోర్టు తిరస్కరించే ధోరణి పెరుగుతున్నందుకు సుప్రీంకోర్టు ఈమధ్య తీవ్ర ఆందోళన వ్యక్తపరిచింది. ప్రజాస్వామ్య రాజ్యం పోలీసు రాజ్యంగా మార కూడదని న్యాయమూర్తులు అభయ్ ఎస్. ఓకా, ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. బెయిల్ దరఖాస్తులను ట్రయల్ కోర్టులు అనవసరంగా తిరస్కరించడం వల్ల సుప్రీంకోర్టు మీద అనవసర భారం పడుతోందని, ట్రయల్ కోర్టు స్థాయిలో పరిష్కరించాల్సిన కేసులకు సంబంధించిన బెయిల్ పిటీషన్లను సుప్రీంకోర్టు పరిష్కరించవలసి రావడం మీద జస్టిస్ ఓకా దిగ్భ్రాంతిని వ్యక్త పరిచారు.**

దర్యాప్తు పూర్తి అయిపోయి చార్జిషీట్ దాఖలైన కేసుల్లో ముద్దాయి రెండు సంవత్సరాలకు పైగా నిర్బంధంలో ఉన్నప్పటికీ ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయకపోవడాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం తప్పుపట్టింది. అది ఓ చీటింగ్ కేసు. ఆ కేసులో బెయిల్ కోసం సుప్రీంకోర్టు దాకా వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. 20 సంవత్స రాల క్రితం ఇలాంటి కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టులకు కూడా చేరేవి కావనీ, కానీ ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా అలాంటి పిటీషన్లతో నిండి పోతోందనీ అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం పేర్కొంది.

ప్రజాస్వామ్య దేశంలో దర్యాప్తు సంస్థలు అనవసరంగా అరెస్టు చేయడానికి వీల్లేదనీ, పోలీసు రాజ్యంగా మార్చకూడదనీ సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర పదజాలంతో తన ఉత్తర్వులలో పేర్కొంది. కస్టడీ అవసరం లేని కేసుల్లో వ్యక్తులను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు 2022లో జారీ చేసిన ఉత్తర్వులను కూడా ధర్మాసనం గుర్తు చేసింది. ప్రజల స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత కోర్టుల మీద ఉంది. అందుకని బెయిల్ మంజూరు చేసే విషయంలో కోర్టులు ఉదారంగా ఉండాలి. 'బెయిల్ అనేది నియమం. జైలు అనేది దానికి మినహాయింపు'. ఈ ప్రాథమిక చట్టపరమైన సూత్రాన్ని కోర్టులు పదేపదే విస్మరిస్తున్నాయి. దీనికి ఉదాహరణగా సుప్రీంకోర్టు ముందుకు వచ్చిన ఈ కేసుని పేర్కొనవచ్చు. ఈ కేసులో ముద్దాయి మోసం కేసులో నిందితుడు. రెండు సంవత్సరాలకు పైబడి కస్టడీలో ఉన్నాడు. పోలీసులు తమ దర్యాప్తును పూర్తి చేశారు. చార్జిషీట్‌ను కూడా దాఖలు చేశారు. అయినప్పటికీ అతని బెయిల్ పిటీషన్‌ను ట్రయల్ కోర్టు %-% గుజరాత్ హైకోర్టులు తిరస్కరించాయి. చివరికి అతనికి బెయిల్‌ని సుప్రీంకోర్టు ఇవ్వాల్సి వచ్చింది.

బెయిల్ మంజూరు చేయడం గతంలో సరళంగా ఉండేది. ఇప్పుడు సంక్లిష్టంగా మారిపోయింది. జవాబు, రిజాయిండర్ (ప్రతి జవాబు)బీ సర్రిజాయిండర్ లాంటి సంస్కృతి పెరిగిపోతోంది. ఎన్.డి. పి.ఎస్., మనీలాండరింగ్ లాంటి చట్టాలు నిరూపణా భారాన్ని ముద్దాయిపైనే మోపుతున్నాయి. దీనివల్ల రెగ్యులర్ బెయిల్ దరఖాస్తులు వెనకబడి పోతున్నాయి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 437(4) ప్రకారం, అదే విధంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 480(4) ప్రకారం... బెయిల్ మంజూరు చేసినప్పుడు తగు కారణాలను రాయాల్సి ఉంటుంది. బెయిల్ తిరస్కరించినప్పుడు ఎలాంటి కార ణాలూ రాయాలని చట్టం నిర్దేశించలేదు. ఇప్పుడు కొత్త చట్టాలు వచ్చాయి. ఈ చట్టాల ప్రకారం తగు కారణాలు మాత్రమే కాదు, ఎందుకు బెయిల్ మంజూరు చేయాల్సి వస్తుందో కూడా వివరంగా రాయాల్సి ఉంటుంది. ఇది రాయడం కొంత కష్టమైన పని. తగు సమయం అవసర మవుతుంది. ఐ.పి.సి. కేసుల్లో అంత వివరమైన కారణాలు అవసరం లేదు. అయినా కోర్టులు బెయిళ్లను తిరస్కరించ డానికే ఎక్కువ మొగ్గు చూపుతున్నాయి. బెయిల్ అనేది నియమం%-% జైలు అనేది మినహాయింపు అనే సూత్రాన్నే కోర్టులు పాటించాలి. మనీ లాండరింగ్, 'ఉపా' లాంటి కేసుల్లో ఈ సూత్రాన్ని కొన్ని మార్పులతో వర్తింప చేయాల్సి ఉంటుంది. గత సంవత్సరం ప్రతి సుప్రీంకోర్టు బెంచ్ ప్రతిరోజూ కనీసం 15 నుంచి 20 బెయిల్ దరఖాస్తులను విచారిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయ్ అన్నారు. సుప్రీంకోర్టు గత నాలుగైదు సంవత్సరాల నుంచి బెయిల్ దర ఖాస్తుల పరిష్కారానికే ఎక్కువ సమయాన్ని కేటాయించాల్సి వచ్చింది. దీనివల్ల రాజ్యాంగపరమైన వివాదాలను పరిష్కరించాల్సిన సమయాన్ని సుప్రీంకోర్టు ఈ కేసుల వివాదాలను పరిష్కరించడానికి వినియోగించాల్సి వస్తోంది.

చాలా బెయిల్ దరఖాస్తులను జిల్లా న్యాయ వ్యవస్థ పరిష్కరించవచ్చు. బెయిల్ అనేది ఒక నియమం అన్న విషయం జిల్లా న్యాయవ్యవస్థకు తెలియని విషయం కాదు. కానీ వారు రకరకాల కారణాల వల్ల బెయిల్స్‌ను మంజూరు చేయడానికి వెనకాడుతున్నారు. అందులో ముఖ్యమైనది %-% బెయిల్ మంజూరు చేస్తే మోటివ్స్‌ని న్యాయమూర్తులకు అంటగడుతారనీ, అదే విధంగా హైకోర్టు పాలనాపరమైన చర్యలు తీసుకుంటుందన్న భయం కూడా న్యాయమూర్తులను వెంటాడుతోంది. హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా బెయిల్స్ విషయంలో రకరకాలైన అభిప్రాయాలు, ఉత్తర్వులను జారీ చేశాయి. అది కూడా మరో కారణం. అందుచేత ఈ మధ్యన బెయిల్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు నిలకడగా ఉన్నాయి. 'బెయిల్ అనేది నియమం. తిరస్కరించడమ నేది మినహాయింపు' అనే సూత్రానికి అనుగుణంగానే సుప్రీంకోర్టులు తీర్పులు ఉన్నాయి. జిల్లా న్యాయ వ్యవస్థ ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని బెయిల్స్‌ను ఉదారంగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాజకీయ ప్రేరేపిత కేసుల సంఖ్య పెరుగుతున్న కాలంలో సుప్రీంకోర్టు, హైకోర్టులపై పని భారం పెంచకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా న్యాయ వ్యవస్థపై ఉంది.

## వాటర్ వరల్డ్‌లో బాలుడు మృతి.. విశాఖలో దారుణం



అమరావతి ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖపట్నంలో మంగళవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నగరంలోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ ఆవరణలోని వాటర్ వరల్డ్ లో ఓ బాలుడు మృతి చెందాడు. నీటిలో దిగిన రిషి(7) అనే బాలుడు అస్వస్థతకు గురికాగా.. నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా బైక్ పై ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రిషిని ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి చేరుకున్న తల్లిదండ్రులకు వైద్యులు దుర్వార్త చెప్పారు. ఆసుపత్రికి తీసుకువచ్చేలోపే రిషి తుదిశ్వాస వదిలాడని వైద్యులు నిర్ధారించారు. వాటర్ వరల్డ్ లోనే రిషి మరణించాడని, దీనిని కప్పిపుచ్చేందుకు నిర్వాహకులు ప్రయత్నించారని బాలుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి యాజమాన్యం సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. పోస్టుమార్టం కోసం రిషి మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించారు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పలాసలో.. ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ కలకలం



శ్రీకాకుళమ్ల ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

శ్రీకాకుళం జిల్లా పలాస సమీపంలో ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ బోగీలు విడిపోవటంతో... ప్రయాణికులు కంగారెత్తారు. సుమారు గంట పాటు ఆందోళన చెందారు. ఒక రకంగా మంగళవారం భారీ ప్రమాదం తప్పింది. వేగంగా ఫలక్ నుమా ఎక్స్ప్రెస్ దూసుకు పోతుంటే.. అకస్మాత్తుగా . ట్రెయిన్ నుంచి బోగీలు విడిపోయాయి. ఇంజన్తో కొన్ని బోగీలు వెళ్లిపోతే.. మరి కొన్ని బోగీలు విడిపోయాయి. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి సికింద్రాబాద్ నుంచి హౌరా ఫలక్ నుమా ఎక్స్ప్రెస్ మందస-సున్నాదేవి మధ్యలోకి చేరే సరికి బోగీలు విడిపోయాయి. ఈ విషయం తెలియడంతో వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. 8వ బోగీ వద్ద ప్రమాదం జరగ్గా.. 15 బోగీలు ఇంజనుతో సహా వెల్లిపోయాయి. ఘటన స్థలానికి రైల్వే సిబ్బంది చేరుకుంది. విడిపోయిన భోగీలను ట్రెయిన్ కు అమర్చారు. ఈ ఘటనలపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు.

## ఏపీలో రూ. 80 వేల కోట్లతో పెట్రోలియం రిఫైనరీ కాంప్లెక్స్ : కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి



న్యూఢిల్లీ ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ.. అవకాశాలు వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. కొత్త ఢిల్లీలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఏపీలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని వెల్లడించారు. గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లమని,. ఇప్పుడు 40 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి.. ఎక్కువ నిల్వ చేస్తామని వెల్లడించారు.. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకు ఉంది అని కేంద్ర మంత్రి తెలిపారు.

## బంగాళాఖాతంలో.. అల్పపీడనం

దక్షిణ తూర్పు బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. దాని కారణంగా ఈ నెల 12వ తేదీ వరకు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో కూడా మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలు ఈ నెల 10వ తేదీ వరకు కొన్ని చోట్ల సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలిపింది. చెన్నై నగరంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అలాగే అండమాన్ తీరంలో కేంద్రీకృతమైన అల్పపీడనం క్రమంగా కదులుతూ ఆంధ్రప్రదేశ్ వైపు పయనించవచ్చని అంచనా వేశారు. దీని ప్రభావం కారణంగా ఈ నెల 9, 10, 11 తేదీల్లో ఏపీలో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రధానంగా కోస్తాతీర ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని తెలిపింది. అలాగే కావేరీ డెల్టా జిల్లాలైన కళ్ళకుర్చి, కడలూరు, పెంబలూరు, తంజావూరులలో అర్థరాత్రి వేళ వర్షం కురుస్తుందని పేర్కొంది.

## అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి నేడు శంకుస్థాపన

కొనుగోలు చేసిన చంద్రబాబు, బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి గృహ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. 2014లో రాజధానిగా అమరావతిని ప్రకటించిన తర్వాత, చంద్రబాబు నాయుడు పాలనను ఇక్కడి నుంచే కొనసాగించారు. అయితే, రాజధాని నిర్మాణంపైనే దృష్టి సారించిన ఆయన సొంతిల్లు నిర్మాణం గురించి పెద్దగా పట్టించుకోలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, అమరావతిని దేశంలోనే అగ్రగామి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలోనే నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేశారు. ఇప్పుడు సొంతిల్లు నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించనున్నారు. చంద్రబాబు సొంతిల్లు కట్టుకుంటుండటంతో రాజధాని రైతుల్లోనూ నమ్మకం పెరిగింది. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు చంద్రబాబు స్వయంగా ఇల్లు నిర్మించుకుంటుండడంతో తమకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నారు. రాజధాని ఎంపిక నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ప్రాధాన్యతనిచ్చారు. అమరావతిపై కుట్రలు జరిగినప్పుడు రాజధాని రైతులకు అండగా నిలిచారు. ఇప్పుడు ఆయన స్వయంగా ఇల్లు నిర్మించడంతో రాజధాని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర నిధులు, ప్రముఖ సంస్థల ఏర్పాటు, వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులతో అమరావతి ప్రాంతంలో సానుకూల వాతావరణం నెలకొంది. చంద్రబాబు నివాస పనులతో అమరావతికి కొత్త శోభ వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు ప్రకటించారు.

**త్రిశంకు స్వర్గంలో వాలెంటీర్లను పడేసిన జగన్**

వాలంటీర్లకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం ఎలాంటి ఆధారం లేకుండా చేశారని.. మంత్రి నారా లోకేష్‌తో కేబినెట్‌లో చర్చించడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు పవన్. వాలంటీర్లకు జీతాలు కూడా ప్రభుత్వం నుంచి ఇవ్వలేదన్నారు. వాలంటీర్ల జీతాలు ఎలా ఇచ్చారో తెలీదని అన్నారు.. వాలంటీర్ నాయకులను జీతాలు ఎలా ఇచ్చారో అడిగి తెలుసుకోవాలని ప్రజలకు తెలిపారు. సీఎం చంద్రబాబు దృష్టిలో మాత్రమే కాకుండా కేబినెట్ దృష్టిలో పెడతానన్నారు. గత ప్రభుత్వం వాలంటీర్లను త్రిశంఖ చక్రంలో పడేశారని వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లను తీసుకున్నప్పుడు సేవ చేయడానికి అని పెట్టారన్నారు. కేబినెట్‌లో వాలంటీర్లకు సంబంధించి మాట్లాడటానికి ఎలాంటి అవకాశం కనిపించడం లేదన్నారు. వాలంటీర్ల పేరుతో ఉద్యోగాలు అని చెప్పి మాయ చేశారని ఇప్పటికే 25 వేల కోట్లు దోచేశారని ఆరోపించారు.

**సీఎస్ఆర్ నిధులతో.**

గిరిజన ప్రాంతాలలో ఉన్న సికిల్ సెల్ ఏనిమియా వ్యాధి బాధితులకు బ్లడ్ అవసరమని.. సీఎస్ఆర్ నిధులతో అయినా ఏర్పాటు చేయాలన్నారు పవన్ . సికిల్ సెల్ ఏనిమియా వ్యాధి డ్రైవ్ చేసి గుర్తించాలని%ఔ% దీనిని కేబినెట్ దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. సీఎం చంద్రబాబుతో చర్చించి అంగన్వాడీలతో పోషక పదార్థాలు అందించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. 2018లో వచ్చినప్పుడు విన్న అన్ని సమస్యలు తన గుర్తు ఉన్నాయని.. కాబట్టే మళ్ళీ వచ్చానని తెలిపారు. సికిల్ సెల్ ఏలేమియా వ్యాధికి సంబంధించి సీఎంకు అవగాహన ఉందన్నారు.

**అరకులో 2.50 లక్షల ఎకరాలలో కాఫీ సాగు**

అరకు ప్రాంతంలో 2.50 లక్షల ఎకరాల భూమిలో కాఫీ పంట వేస్తున్నామన్నారు పవన్. ఇక్కడ ఉన్న భూములను అందరికి అందుబాటులోకి వచ్చేలా చేస్తున్నామన్నారు. దింసా డాన్స్ చేసే వాళ్లకు, ఉసిరి, స్ట్రాబేర్రి, లాంటి పంటలు వేసి ఉమ్మడి సాగు చేస్తే జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు తీసుకువచ్చి డెవలప్ చేస్తామన్నారు. అటవీ శాఖ, మార్కెటింగ్ శాఖ ద్వారా పండించిన పంటలను విశాఖలో మార్కెటింగ్ చేస్తానని తెలిపారు. కురిడి గ్రామాన్ని ప్రయోగాత్మకంగా ఎంచుకుని వాణిజ్య పంటలు పండించాడానికి మార్గాలు వెతుకుతామన్నారు. నరేగా జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు తీసుకువచ్చి పంచాయితీ రాజ్ శాఖ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. సినిమా వాళ్లకు, టీవీ సీరియల్ వారికి అవకాశం ఉండేలా వసతులు ఏర్పాటు చేయాలన్నారు. టూరిజం శాఖ నుంచి పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో వస్తామని చెప్పారు.

**మీ ఇబ్బందులు పరిష్కరిస్తా**

కుల ధ్రువీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని.. ఈరోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు డిప్యూటీ సిఎం . వ్యాసనాలు, గంజాయి వద్దు, గంజాయి కంటే తులసి మొక్క నాటడం మంచిదని సూచించారు. కురిడి గ్రామానికి అధికారులను పంపిస్తానని.. అరకు, పాడేరుకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేయలేమని తెలిపారు. టూరిజంలా గ్రామ దేవతల ఆలయాలను సాంస్కృతిక శాఖతో కలిపి అభివృద్ధి చేయడానికి చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతం అందాలు పెరిగేలా చూడాలి తప్ప అందం పోయేలా ఉండకూడదన్నారు. తాను గిరిజనుడిగా పుట్టలేదు కానీ ఆలోచన ఉందన్నారు. కేరళ టూరిజం మోడల్‌ను దృష్టిలో పెట్టుకుని అరకు టూరిజం కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

## పవన్ కుమారుడికి ప్రమాదం

### సింగపూర్ బయలుదేరిన డిప్యూటీ సిఎం

తెలుసుకుంటున్నారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సింగపూర్ వైద్యులు తెలిపారు.

**సీఎం చంద్రబాబు ఆరా**

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. సింగపూర్ స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించిందని ముఖ్యమంత్రి తెలిపారు. సింగపూర్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించానని సీఎం చంద్రబాబు అన్నారు. ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్, వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తదితరులు పవన్ కుమారుడు మార్క్ శంకర్ కు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయాల నుండి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## మంగళగిరి రూపురేఖలు మార్చేస్తున్న మంత్రి లోకేష్

లోకేష్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్ ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. దీంతో పాటు మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్క్ లు, పలు చెరువులను దశల వారీగా అభివృద్ధి చేయనున్నారు. మంగళగిరిలోని టిడ్కో పార్క్ ను రూ.9 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెలలోనే పనులు ప్రారంభం కానున్నాయి. నులకపేట, చినకాకానిలో లేక్ పార్క్ లను అభివృద్ధి చేయనున్నారు. మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను క్రమపద్ధతిలో నెరవేరుస్తున్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు కంటి పరీక్షలు

### ఆరోగ్యంగా ఉండాలని జిల్లా ఎస్ఈ పి.సాల్మన్ రాజు పిలుపు.



**ఏలూరు ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్థానిక విద్యుత్ భవన్లో ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు నేత్ర పరీక్షలు ఈరోజు ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అన్ని రకాలుగా ఫిట్ గా ఉండాలని ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. దీనికి డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యం లో ముందుకు వచ్చి ఉద్యోగులకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని, దీన్ని అందరు ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు తురగా రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో పని ఒత్తిడితో పని చేస్తున్న మాకు మరి ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించి మా ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటున్న ఎస్ఈ సాల్మన్ రాజు గారికి, సర్కిల్ మేనేజ్మెంట్ కి ఉద్యోగుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.. అలాగే సర్కిల్ ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్యా నాగేశ్వరరావు, ఎం రమేష్, వి రాము, పి శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్, యస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు..

### నర్సరీ అసోసియేషన్ పాలకవర్గంతో

# డాక్టర్ గోరంట్ల సమావేశం

### పలు నర్సరీ సమస్యలపై చర్చలు

**అయినవిల్లి, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియంపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఆఫీస్ వద్ద మంగళవారం డాక్టర్ గోరంట్ల రవి కిరణ్ నర్సరీ అసోసియేషన్ పాలక వర్గం తో సమావేశం నిర్వహించారు.ఆయనకు అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప పాలక వర్గ సభ్యులు మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు.



కడియం నర్సరీ రంగం జాతీయ స్థాయిలోనే గాక అంతర్జాతీయంగా పేరొందడానికి కారణం నర్సరీ రైతులు కృషేనని రవి కిరణ్ ప్రశంసించారు.ఈ నర్సరీ వ్యవస్థ ఎందరికో ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందన్నారు. కడియం లో క్లస్టర్ గా ప్రభుత్వం ద్వారా ఒక ల్యాండ్ తీసుకుని దానిలో రైతులకు అవసరమైన మోడ్రన్ టెక్నాలజీని నర్సరీ రైతులకు చేరువ చేయాలన్నారు.అదే విధంగా కడియం నర్సరీ ల మార్కెటింగ్ మరింత గా పెంపొందించుకోవడానికి అంతర్జాతీయంగా వ్యాపారాన్ని అభివృద్ధి ప్రమోట్ చేయడానికి నర్సరీ ఎక్స్పో ,ఫెస్టివల్స్ నిర్వహించాలన్నారు.

పూణే తరహాలో మన కడియం నర్సరీ రైతులు టెక్నాలజీని అవలంబించాలి టిషు్య కల్చర్ పద్ధతిలో ప్లాంట్ ప్రొడక్షన్ చేసుకోవాలన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి రైతులకు అవసరమైన ఉపకరణాలు వంటివి సబ్సిడీలో అందించేందుకు నారా లోకేష్ తో చర్చించామని రవి కిరణ్ తెలిపారు.నర్సరీ రైతులకు నిత్యం అవసరమైన ప్లాస్టిక్ బ్యాగ్స్ లార్జ్ క్వాంటిటీ లో అవసరం ఉందని వాటిని ప్రభుత్వం ద్వారా రాయితీలో అందించాలని అలాగే ప్రస్తుతం నర్సరీ రైతులు మట్టి కోసం పడుతున్న ఇబ్బందులు గురించి రత్నం అయ్యప్ప వివరించారు.నర్సరీలకు సుమారుగా రెండు వేలు వరకు సోలార్ పంపు యూనిట్లు అవసరమని వాటిని రైతులకు ప్రభుత్వం ద్వారా రాయితీలో అందించాలని ఆయన కోరారు.దీనికి రవికిరణ్ స్పందిసయ వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లతో చర్చించి సమస్యలకు పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని,అసోసియేషన్ ఉపాధ్యక్షులు బోడపాటి గోపాలకృష్ణ,జనరల్ సెక్రటరీ కొండేపూడి నాగు,సెక్రటరీ తాడాల నాగేశ్వరరావు,జాయింట్ సెక్రటరీ గాజుల రత్తయ్య,ట్రెజరీ రత్నం బాబ్జీ, జాయింట్ ట్రీజరర్ పిల్లా శ్రీనివాస్,పి ఆర్ ఓ బోడపాటి సత్యనారాయణ,డైరెక్టర్లు మల్లు శివన్నారాయణ,గాదా నాగేశ్వరావు,క్రొవ్విడి వాసు,ముద్రగడ జేమి,కడియం హార్టికల్చర్ ఆఫీసర్ డి. సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# స్క్రిప్ట్ చదవడం కాదు.. కామన్ సెన్స్ వాడు పేర్నీ

- పిచ్చి మద్యాన్ని తెచ్చి ప్రజల ప్రాణాలు తీసింది వైసీపీ నేతలే
- మద్యం స్కాంపై సీఐడీ విచారణ వేయగానే తాడేపల్లిలో ఫైళ్లు తగులబెట్టారు
- మద్యం షాపుల ముందు టీచర్లను కాపలా పెట్టిన ఘనత జగన్ రెడ్డిది
- వైసీపీ లిక్కర్ స్కాం బయటపెట్టి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



**మచిలీపట్నం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో పేదల రక్తాన్ని తాగిన వైసీపీ నేతలు నేడు మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని వాగుతుంటే ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు మంత్రి రవీంద్ర మీడియాతో మాట్లాడారు. వైసీపీ మద్యం కుంభకోణంపై విచారణ వేగవంతం కావడంతో ప్రజల దృష్టి మరల్చమని వచ్చిన ఆదేశాల మేరకు మీడియా ముందుకు స్క్రిప్ట్ తీసుకొచ్చి పేర్ని నాని ఏదేదో వాగుతున్నాడన్నారు. "మద్యం దోపిడీ లక్ష్యంతో గతంలో ఎక్సైజ్ శాఖను నాశనం చేశారు. ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో రూ.50 ఉండే క్వార్టర్ రూ.200కి అమ్మి ప్రజల్ని దోచుకున్నారు. మద్య నిషేధం చేస్తానన్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలి"అని ఆయన డిమాండ్ చేశారు. మద్యం దోపిడీకి ఎవరూ అడ్డు రాకుండా ఉండేందుకు డిస్టిలరీలను బెదిరించి, భయపెట్టి హస్తగతం చేసుకున్నారని తెలిపారు. "మొత్తం కుంభకోణంపై సీఐడీ విచారణ జరుగుతోందని, ప్రతి ఒక్కరి పాత్రను బట్టబయలు చేసి చూపిస్తాం. తప్పు చేయనపుడు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారు? ఫైళ్లు ఎందుకు తగులబెట్టారు?" అని ప్రశ్నించారు.


వైసీపీ నేతలు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజల్ని మభ్యబెట్టాలని చూసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బెల్టు షాపుల గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలు.. గత ఐదు సంవత్సరాలు కొన్ని మండలాల్లో మద్యం షాపులే లేకుండా చేసి బెల్టు ఏర్పాటు చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. "దేశం మొత్తం దొరికే మద్యం బ్రాండ్లను ఏపీ నుండి తరిమేశారు. కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దారు. ఇదే అదనుగా కొంత మంది సరిహద్దు రాష్ట్రాల నుండి మద్యాన్ని అక్రమంగా రవాణా చేసి జేబులు నింపుకున్నారు. ఫలితంగా రాష్ట్ర ఆదాయం ఘోరంగా పడిపోయింది. 2019 నాటికి తెలంగాణతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం వ్యత్యాసం రూ.4 వేల కోట్లు ఉండగా, 2024 నాటికి రూ.42 వేల కోట్లకు చేర్చారు" అని మంత్రి రవీంద్ర ఆరోపించారు. "కూటమి అధికారంలోకి వచ్చాక అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపును నిర్వహించింది. 90 వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి వచ్చింది. మరోవైపు ఎన్నికల హామీ మేరకు గీత కులాలకు 340 మద్యం షాపుల్ని కేటాయించాం. 350కి పైగా నాణ్యమైన మద్యం బ్రాండ్లను తీసుకొచ్చాం. మరోవైపు మద్యం క్వాలిటీని 13 రకాలుగా పరీక్షించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నాం. ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో డిస్టిలరీ నుండి బయటకొచ్చినప్పటి నుండి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి బాటిల్ ట్రాక్ చేసేలా ఏర్పాటు చేశాం. గతంలో జగన్ రెడ్డి తరిమేసిన బ్రాండ్లను ఏపీకి తీసుకొచ్చాం. ఫలితంగా సరిహద్దుల నుండి మద్యం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాం" అని ఆయన వివరించారు.

జగన్ రెడ్డి హయాంలో తయారు చేసిన కల్తీ మద్యాన్ని డిపోల్లోనే దాచిపెట్టామని, వాటిని ఇప్పటికే పరీక్షించి నివేదికలు సిద్ధం చేశామన్నారు. సీఐడీ, సిట్ విచారణ వేగవంతంగా జరుగుతోందని, డిస్టిలరీల్లో విద్యుత్ బిల్లుల వినియోగాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. మీ అరాచకాలకు సంబంధించిన సాక్ష్యాలన్నీ భద్రంగా ఉన్నాయని, భయపడాల్సిన అవసరం లేదని రవీంద్ర ఎద్దేవా చేశారు.

"గత ఐదేళ్లు రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడి అమ్మకాలతో యువత జీవితాలు చిత్తయ్యాయి. మహిళలపై అఘాయిత్యాలు పేట్రేగిపోయాయి. జగన్ రెడ్డి ఇంటి సమీపంలోనే ఒక యువతిపై అత్యాచారం చేస్తే కనీసం నిందితుడిని అరెస్టు చేయలేదు. కానీ నేడు ఆడపిల్లపై చేయి వేయాలంటే కూడా భయపడే పరిస్థితిని రాష్ట్రంలో కల్పించాం. సోషల్ మీడియా పోస్టుల గురించి, అరెస్టుల గురించి మాట్లాడే అర్హత కూడా వైసీపీ నేతలకు లేదని గుర్తుంచుకోవాలి. సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారనే నెపంతో 72 ఏళ్ల రంగనాయకమ్మను, అంకబాబును ఏ స్థాయిలో చిత్రహింసలకు గురి చేశారో మరిచిపోయారా" అని ప్రశ్నించారు. "తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య లాంటి బీసీ బిడ్డలను నడి రోడ్డుపై పీకలు కోసి చంపిన నీచ చరిత్ర వైసీపీ నేతలదే. ఎన్నికల పరిశీలనకు వెళ్లిన టీడీపీ నేతలపై హత్యాయత్నం చేసిన తురకా కిషోర్కు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వడం అరాచకాలను ప్రోత్సహించడం కాదా పేర్నీ" అని మంత్రి రవీంద్ర ప్రశ్నించారు. "రాష్ట్రంలో అత్యంత పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టాం. ఇసుక, మద్యం పాలసీలే అందుకు నిదర్శనం. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కి తిన్న వ్యక్తి మీడియా ముందుకొచ్చి నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. స్క్రిప్ట్ చదవడం కాదు.. కామన్ సెన్స్ వాడాలి" అని పేర్ని నానికి మంత్రి రవీంద్ర చురకలంటించారు. 8000 బస్తాల పేదల బియ్యాన్ని దోచుకుని పోలీసుల నుండి తప్పించుకుని తిరిగారని, బియ్యం దందా మొత్తాన్ని బయటపెట్టి తీరుతాం.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు.

"రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఆర్థికాభివృద్ధిలో దేశంలోనే ఏపీని రెండో స్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పి4 కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. 74ఏళ్ల వయసులోనూ చంద్రబాబు నాయుడు కాళ్లకు చక్రాలు కట్టుకుని దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులు తీసుకొస్తున్నారు. పరిశ్రమల స్థాపినతో ఉద్యోగాలు కల్పించేందుకు తపిస్తున్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని మానవ వనరుల ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మంత్రి నారా లోకేశ్ శ్రమిస్తున్నారు. ఇలాంటి మంచి పనుల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు కొంత మంది స్క్రిప్ట్ పట్టుకుని మీడియా ముందు దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా.. రాష్ట్ర అభివృద్ధే మాకు తొలి ప్రాధాన్యం. అదే సమయంలో తప్పు చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలి పెట్టే ప్రశక్తే లేదు" అని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# తమిళనాడు గవర్నర్ రవికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గవర్నర్ల అధికారాలపై సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన పలు బిల్లులకు గవర్నర్ రవి అనుమతి ఇవ్వలేదు. గవర్నర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు న్యాయ స్థానం కీలక తీర్పు వెల్లడించింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు ఎప్పటికీ నిర్ణయం తీసుకోకుండా ఉంచలేరని సుప్రీంకోర్టు తెలిపింది. గవర్నర్ ఒకసారి తిరస్కరించిన బిల్లును అసెంబ్లీ మళ్లీ ఆమోదించిన తర్వాత, రెండోసారి అదే బిల్లును రాష్ట్రపతికి పంపే అధికారం గవర్నర్కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్లర్ల నియామకం సంబంధిత బిల్లులను కూడా గవర్నర్ రవి ఆమోదించని విషయం తెలిసిందే. బిల్లులను గవర్నర్ నిరవధికంగా నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్ట్ పేర్కొంది.

**సుప్రీం తీర్పు చారిత్రాత్మకం: స్టాలిన్**

రాష్ట్ర బిల్లులపై గవర్నర్ పాత్రకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభివర్ణించారు. ఈ తీర్పు కేవలం తమిళనాడుకు మాత్రమే పరిమితం కాదని, ఇది అన్ని రాష్ట్రాలు సాధించిన విజయమని అన్నారు. సుప్రీంకోర్టు నుంచి తమిళనాడు ప్రభుత్వానికి లభించిన ఊరటపై అసెంబ్లీలో స్టాలిన్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పుతో గవర్నర్ నిలిపి ఉంచిన బిల్లులన్నీ ఇప్పుడు ఆయన ఆమోదముద్ర పడి చట్టరూపం దాలుస్తాయని చెప్పారు. అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ కాదనలేరని రాజ్యాంగం చెబుతోందని, అయితే ఆయన అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటు, ఎడతెగని జాప్యం చేస్తూ వచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించిన పదికి పైగా బిల్లులను గవర్నర్ రవి అడ్డుకుంటున్నారని, నిరవధికంగా జాప్యం చేస్తున్నారని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కీలక బిల్లులు ఆమోదం పొందకపోవడంతో ప్రభుత్వం ఇబ్బందులు పడుతోందని ఆ పిటిషన్లో పేర్కొంది. దీనిపై మంగళవారంనాడు విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన తీర్పునిచ్చింది. బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపినప్పుడు దానిని రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపడం సరికాదని న్యాయమూర్తులు జేబీ పరిడివాలా, ఆర్.మహదేవన్లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. బిల్లులను గవర్నర్ నిరవిధికంగా నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. గవర్నర్ చర్య చట్టవిరుద్ధమని, ఏకపక్షమని పేర్కొంటూ తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు తీర్పుపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యం "ఎక్స్"లో హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం ఒక్క తమిళనాడుదే కాదని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల విజయమని అన్నారు. రాష్ట్రాలకున్న లెజిస్లేటివ్ హక్కులను పునరుద్ధాటించే తీర్పు ఇదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన గవర్నర్లు విపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రగతిశీల లెజిస్లేజివ్ సంస్కరణలను అడ్డుపడే సంస్కృతికి ఈ తీర్పు ఫుల్‌స్టాప్ పెట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాల మధ్య సమతుల్యతను పునరుద్ధించడంలో కీలకమైన తీర్పునిచ్చిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తమిళనాడు ప్రజలకు, లీగల్ టీమ్‌కు అభినందలు తెలిపారు.

# పవన్ కుమారుడికి ప్రమాదం కావడంతో ఎమ్మెల్యే అంజిబాబు పూజలు

### మార్క్ శంకర్ ఆరోగ్యం కుదుటపడాలంటూ ఆంజనేయ స్వామికి పూజలు



**భీమవరం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదం కావడంతో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పూజలు నిర్వహించారు. సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో మార్క్ శంకర్ చిక్కుకుని చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని ఈ విషయం తెలియడంతో ఎమ్మెల్యే అంజిబాబు నందమూరి గరువులోని అంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మార్క్ శంకర్ ఆరోగ్యం కుదుటపడాలని త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. ప్రస్తుతం మార్క్ శంకర్ కు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పూజ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, గంటా త్రిమూర్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణం.

**భీమవరం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కాకినాడ కొత్త పోర్టు రైల్వే స్టేషన్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ లో శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సుబ్రమణ్య శివాశర్మ,చిట్టీడి మూర్తి,గాదే శివరామకృష్ణ పేర్కొన్నారు. వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి వారికి ప్రాతఃకాల అభిషేకాలు,అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, ముత్తైదువులచే లలితా పారాయణం, చండీహోమం తదితర క్రతువులు నిర్వహించారు.అనంతరం స్వామి వారి దేవాలయంలో వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణంలో మాజీ కౌన్సిలర్ చిట్టిడి నారాయణ మూర్తి , సత్యవతి, సాయి ఈశ్వర సత్యనారాయణ, సూర్య వెంకటలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయాన్ని 1964 మల్లవరపు సత్యనారాయణ శంకుస్థాపన చేయడం జరిగిందని,1976లో విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. శివ పార్వతి కళ్యాణం సందర్భంగా వివిధ రకాల పూలు, వివిధ రకాల ద్రవ్యలతో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నదానం చేపట్టడం జరిగిందని తెలిపారు.శ్రీ వేంకటేశ్వర స్వామి, శివ పార్వతులు ఓకే ప్రాంగణంలో కొలువుదీరి ఉండడం ఇక్కడి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారపు రమేష్, సూర్య ప్రదీప్, హేమ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

బుధవారం 09 ఏప్రిల్ 2025

### ఈనెల 10 న రామచంద్రపురం,

# పామర్రులో మెగా జాబ్ మేళా

**నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు శుభవార్త....**

**మంత్రి వాసంశెట్టి సుభాష్ ....**

రామచంద్రపురం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రామచంద్రపురం నియోజవర్గంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకుని ఖాళీగా ఉంటున్న నిరుద్యోగులకు ఇది ఒక శుభవార్త. నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయం, ఆదేశాలు మేరకు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి స్థానిక విఎస్ఎం కళాశాలలో, అలాగే కె.గంగవరం మండలం పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 700 మందికి కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ ఏరియాలో పనిచేసే వారికి రూ.12,400/- వరకు జీతం, ఉచిత భోజన సదుపాయం,ఈ ఎస్ ఐ, పిఎఫ్ కటింగ్ లుంటాయన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో పని చేసే వారికి రూ.15 వేలు నుంచి 18 వేలు వరకు జీతం ఇస్తారని, భోజన సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ లుంటాయన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పదవ తరగతి, ఇంటర్ పాసైన మార్క్ లిస్టు, ఆధార్ కార్డు, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలుతో హాజరుకావాలని మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం తెలిపారు.

## గుడిమూల గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సఖినేటిపల్లి ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మండల బిజెపి ఆధ్వర్యంలో గుడిమూల గ్రామంలో బిజెపి 45వ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా పార్టీ జెండాను జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస్ నగేష్ ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచి ఘనంగాన నిర్వహించారు. మాలే మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో ప్రజల ప్రయోజనాల కోసం అనేక సంస్కరణలు, సవరణలు తీసుకొచ్చారని సంక్షేమమే, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. బిజెపిపై ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని మింగుడు పడని కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను గాలికి వదిలి బిజెపిపై నిరాదరణ ఆరోపణలు, విమర్శనలతోటి కాంగ్రెస్ ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి డ్రైనేజి సెల్ కన్వీనర్ చంపటి శివరామకృష్ణంరాజు, మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు సురేష్, ఉద్దరాజు రామకృష్ణంరాజు, బోనం నాయుడు, గుబ్బల నాగరాజు, ఇందుకూరి సుబ్బరాజు, రావూరు బాబ్జి, మల్లాడి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా డాన్ బోస్కో ప్రిపరేటర్ స్కూల్ పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే.

అమలాపురం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



పిల్లలకు మొదటి ఉపాధ్యాయురాలు తల్లిని వారు చిన్నతనం నుంచి మంచి అలవాట్ల తో మంచి వాతావరణంలో పెంచి విద్యాబుద్ధులు నేర్పితే భవిష్యత్తు లో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని డాన్ బోస్కో సంస్థ రెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం డాన్ బోస్కో ప్రిపరెటరీ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సరదా సన్నివేశాలతో కూడిన ఆటపాటలను నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లులకు మ్యూజిక్ చైర్స్,, రిప్మ్ డాన్స్ సర్కిల్స్, టగ్ ఆఫ్ వార్ గేములు ఫాదర్ యోహాన్ సిస్టర్స్ ఉపాధ్యాయినీయుల తో నిర్వహించారు. నిరంతరం బిజీగా ఉండే తల్లిదండ్రులకు ఈ గేములు సంతోషంతో పాటు సంతృప్తినిచ్చి సమాజంలో బంధాలను పెంపొందించేందుకు ఇటువంటి ఆటపాటలు సంతోష నింపుతాయని తల్లిదండ్రుల పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా ప్రిపరేట్ స్కూల్ హెడ్ మిస్టర్స్ సిస్టర్ జెస్సీ జోసెఫ్ మాట్లాడుతూ సాధారణంగా స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ మాత్రమే నిర్వహిస్తారని కానీ తమ స్కూల్లో విద్యార్థులకు తల్లిదండ్రులతో కుటుంబ సభ్యులతో పెద్దలతో ఎలా బంధాన్ని నిలుపుకోవాలో పెంపొందించుకోవాలో చిన్నతనం నుండే నేర్పిస్తామని అందులో భాగంగానే విద్యార్థులు తల్లిదండ్రులకు గ్రాండ్ సెలబ్రేషన్స్ డే నిర్వహించి విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలని దానిపై ఆధ్యాత్మికతతో కూడిన బంధాన్ని పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరుకోవాలని లక్ష్యంతో మీకు తెలియజేయడానికి ఈ గ్రాండ్ సెలబ్రేషన్స్ మీటింగ్ ఏర్పరచామని ఆమె పేర్కొన్నారు. అలాగే ఈ స్కూల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్యాంబాబు మాట్లాడుతూ విద్యార్థులుకు నేడు తల్లిదండ్రులు విద్య కన్న ముందు సెల్ ఫోన్ తో సహవాసం చేసే అలవాట్లు నేర్పిస్తున్నారని సెల్ ఫోన్ తుపాకీ కన్నా ప్రమాదకరమని వాటి ప్రభావం పిల్లలపై చాలా చూపుతుందని భవిష్యత్తులో ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని కాబట్టి వారిని సెల ఫోన్ దూరంగా ఉంచి కుటుంబ సభ్యులతో పెద్దలతో బాంధవ్యాలను పెంపొందించే ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. అనంతరం ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులు తల్లిదండ్రులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ యోహాను సిస్టర్ శాంతి, జెస్సి జోసెఫ్, ఉపాధ్యాయులు యార్లగడ్డ జ్యోతి కౌరు రేవతి పోలుమాటి శ్రీ సుధా వడ్లమూడి రేష్మి నక్క శిరీష గౌతం ఆశ కత్తులు రామజ్యోతి సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురం ఎమ్మెల్యేని పరామర్శించిన మంత్రి...

అమలాపురం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు... ఆయన ఆరోగ్యం పై వివరాలు అడిగి రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేని పరామర్శించిన వారిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి పత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, అమ్ముడా చైర్మన్ స్వామి నాయుడు, దొంగ శ్రీను తదితరుఖు ఉన్నాడ.

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు ఘన స్వాగతం



రావులపాలెం,, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజమహేంద్రవరం వెళ్తున్న కేంద్ర సహాయక శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు మంగళవారం రావులపాలెంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన స్వాగతం పలికారు. రావులపాలెంలోని టి.ఎస్.ఎన్.బి ఫంక్షన్ హాల్ వద్ద ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి కలిసి మంత్రికి పూలమాలలు, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, బీజేపీ నాయకులు తమనంపూడి రామకృష్ణ రెడ్డి, సాధనాల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విఘ్నేశ్వరాలానికి వెండి వస్తువులు

# బహూకరణ

అయినవిల్లి, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ప్రసిద్ధ విఘ్నేశ్వరాలయాన్ని ఇరువురు భక్తులు దర్శించి మంగళవారం వెండి వస్తువులను బహుకరించారు. విశాఖపట్నం నకు చెందిన తోట షణ్ముకేశ్వర సాయి కృష్ణ రమణమ్మ కుటుంబీకులు శ్రీ విఘ్నేశ్వర స్వామి అంతరాలయంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి 1,570 గ్రాముల వెండి నాగాభరణ, కాట్రేనికోన గ్రామానికి చెందిన గ్రంది శ్రీకృష్ణ సుశాంత్ శ్రీ విఘ్నేశ్వర స్వామికి 511 గ్రాముల వెండి పళ్లెం బహూకరించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించారు. వీరిని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎమ్ సత్యనారాయణ రాజు అభినందించినారు.

### కాలువ డ్రైన్ పూడిక తొలగింపు

# పనులకు శ్రీకారం



కొత్తపేట, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కొత్తపేట మండలం అవిడి గ్రామంలో గోరింకల కాలువలో కలిసే డ్రైన్ పూడిక తొలగింపు పనులకు మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శ్రీకారం చుట్టారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు ,డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# అంగరంగ వైభవంగా వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవం



ఆత్రేయపురం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 13వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో మొదటి రోజు సోమవారం వేద పండితుడు ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఋత్విక వరుణ, దీక్షాధారణ, మృత్సంగ్రహణ, అంకురార్పణ, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు హెూమం, గరుడ హెూమం, భేరీ పూజ, దిగ్దేవతా బలిహారణ, ధ్వజారోహణ, నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం ఉదయం ప్రధాన హెూమాలు, నిత్య బలిహారణ తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఎదురుకోలోత్సవం, స్వామి వారి రథోత్సవం, సాయంత్రం కళ్యాణం జరగనున్నాయి. సుమారు లక్ష మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆర్డీవో శ్రీకర్, డీఎస్పీ మురళీమోహన్ తదితర అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యుత్ దీపాలు, రంగు రంగుల పూల అలంకరణతో వాడపల్లి వెంకన్న ఆలయం దేదీప్యమానంగా వెలుగొందుతోంది.







## కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

**కాకినాడ ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్థానిక 10వ వార్డు దుమ్ములపేట లో అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాన్నీ పరామర్శించిన సుంకర విద్యాసాగర్ ,మాజీ కూడా చైర్ పర్సన్ శ్రీమతి రాగిరెడ్డి చంద్రకళ దీప్తికుమార్ . అగ్ని ప్రమాదం జరిగినా తీరు బాధితులతో మాట్లాడి తెలుసుకుని వాళ్లకి భరోసా కల్పించి,చంద్రశేఖర్ రెడ్డి తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఇలాంటి అగ్ని ప్రమాదాలు గతం లో జరిగినప్పుడు మన నాయకుడు అధికారంలో ఉన్నప్పుడు వెంటనే స్పందించి వాళ్లకు నిత్యవసర వస్తువులు, ఉండడానికి నివాసం ప్రభుత్వం తరపున సదుపాయలు కల్పించడం జరిగేది అని మరి ఈ కూటమి ప్రభుత్వంలో అగ్ని ప్రమాదం జరిగి 10 రోజులు అయినా పట్టించుకునే నాయకులు ఎవ్వరు లేరనీ ,ఇంకానైనా ప్రభుత్వం తరపున అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దుమ్ముల పేట కి చెందిన నాయకులు వై ఎస్ ఆర్ సి పి పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలుగింటి వారి సాంప్రదాయాల రుచులు...ఉగ్గిస్ రెస్టారెంట్



**కాకినాడ ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

హెచ్.పీ గ్యాస్ కంపెనీ వద్ద నూతనం గా ఏర్పాటు చేయబడ్డ ఉగ్గిస్ రెస్టారెంట్ ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ భోజనం విషయంలో మన తెలుగింటి సాంప్రదాయాలు మరవకుండా పాత రుచుల్ని కొత్తగాపరిచయం చేయడం ఎంతో కృషి చేసిన యువ దంపతులను అభినందించారు. పీవీఎన్ మాధవ్,బిక్కిన విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తోట చరణ్ దంపతులు ఉగ్గిస్ రెస్టారెంట్ సక్సెస్ ఫుల్ నడుపుతారని మంచి ఆహారం ఇవ్వాలనికోరారు అనంతరం వచ్చిన అతిథులకు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తోట నాయుడు, పైడా కృష్ణ మోహన్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ ఎక్స్ కార్పొరేటర్ పారాబత్తుల లోవబాబు, కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## గోర్సలో ఉద్రిక్తత

### ..రాములోరి భూముల కబ్జా విడిపించాలని గ్రామస్తుల పోరాటం

**కాకినాడ ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

యు కొత్తపల్లి మండలం గోర్సలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం దేవాదాయశాఖపరిధిలో ఉంది .ఈ ఆలయానికి చెందిన 19.92 ఎకరాల భూములు 34 మంది కబ్జా చేసినట్లు స్వయంగా ఆ శాఖ అధికారులు గుర్తించారు .ఎప్పటి నుంచో గ్రామస్తులు ఈ భూములు విడిపించాలని రాములోరి భూములు ఆలయానికి ఇచ్చి ఆ ఆదాయం ద్వారా ఆలయం అభివృద్ధి పరచాలని కోరుతున్నారు. కానీ దేవాదాయశాఖ పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకువెళ్లారు. ఇటీవల గ్రామస్తులు, భక్తులు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబును కలిశారు. ఆయన వెంటనే స్పందించారు. జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ సుబ్బారావుకు సూచించారు. దీంతో సుబ్బారావు ఆక్రమణదారులకు ఈవో ధనలక్ష్మితో నోటీసులు ఇప్పించారు. వారికిచ్చిన గడువు పూర్తయింది. ఆక్రమణదారుల నుంచి ఎలాంటి సమాధానం లేదు. దీంతో ఈ నెల నాలుగో తేదీన భూములు స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. భూములు స్వాధీనం కోసం 29 మంది దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బందిని కూడా నియమించారు. నాలుగో తేదీన పిఠాపురానికి ఎమ్మెల్సీ నాగబాబు వస్తున్నందున తాము బందోబస్తు ఇవ్వలేమని సిఐ చెప్పడంతో స్వాధీన ప్రక్రియ వాయిదా వేసినట్లు డిఈఓ సుబ్బారావు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామస్తులు గోర్స లో భారీ ఆందోళన నిర్వహించారు. స్వామివారి ఆలయం నుంచి రాలి నిర్వహించి భారీ ఆందోళన చేపట్టారు. దేవాదాయ, రెవిన్యూ ,పంచాయతీ అధికారులు వచ్చి సమాధానం చెప్పాలని నిలదీశారు. కబ్జా అయిన భూములు విడిపించమంటున్నాము ఇది కూడా నేరమా అంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కచ్చితంగా రాములోరి భూములు ఆలయానికి దక్కాల్సిందే. కొందరు అధికారులు ముడుపులు తీసుకున్నారు అంటూ ఆరోపణలు కూడా చేశారు. డీఈవో సుబ్బారావును వివరణ కోరగా ఎస్పీ నుంచి తమకు ఆదేశాలు వస్తే తప్ప తాము బందోబస్తు ఇవ్వలేమని తమకు పోలీసులు చెప్పారని వివరణ ఇచ్చారు. పోలీసు ప్రొటక్షన్ లేనిదే తాము అక్కడికి వెళ్ళలేని పరిస్థితి ఉంది అన్నారు. పోలీసు బందోబస్తు వచ్చిన వెంటనే తమ శాఖకు చెందిన భూములు స్వాధీనం చేసుకుని వాటిని మూడేళ్లకోసారి పంట పండించుకునే హక్కు కోసం బహిరంగ వేలం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉపముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఇలా దేవుడి భూములు అన్యాక్రాంతం , అయిపోతున్నా వాటికోసం భక్తులు పోరాటం చేస్తున్నా పోలీసులు ఎందుకు సెక్యూరిటీ ఇవ్వడం లేదు అన్నది ప్రశ్నగా మరింది. ఇప్పటికే తన నియోజకవర్గ పరిధిలోని నాలుగు పోలీస్టేషన్ల లో పనిచేస్తున్న వారిపై నిఘా పెట్టాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారకంగా పోలీసులకు లేఖ రాసింది. కానీ పోలీసులు జాప్యం చేయడంపై అనుమానాలు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నగరంలో వీధికుక్కల నివారణకు చర్యలు

**ప్రణాళికగా వెలుతున్నాం... ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నాం**
**పిల్లలు బయటకు వెళ్ళినప్పుడు తలిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**
**పందుల సమస్యకూ పరిష్కారం చూపిస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**సీఎం సహాయ నిధి ద్వారా 79 మందికి రూ.కోటి 20 లక్షలు సాయం**



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో వీధి కుక్కల దాడిలో బాలుడు మరణించిన సంఘటనపై ప్రభుత్వం అప్రమత్తమైందని ఇకపై ఇలాంటి దురదృష్టకర సంఘటనల జరగకుండా మున్సిపల్, వైద్య శాఖ మంత్రులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రాజమండ్రిలో వీధి కుక్కల బెడద లేకుండా ఇప్పటికే తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రిలో 20 వేల కుక్కలు ఉన్నాయని, వాటిలో 13 వేల కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు చేయించినట్లు నగర పాలక సంస్థ ఆరోగ్యం విభాగం అధికారులు రికార్డెడ్‌గా చెబుతున్నారని అన్నారు. క్వారీ ప్రాంతంలో ఉన్న ఎవిసి సెంటర్ ద్వారా రోజుకు 15 కుక్కలకు ఆపరేషన్లు చేసేవారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తాను చొరవ తీసుకుని అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం రోజుకు 50 కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు చేసే అవకాశం ఉందని వివరించారు. రాజమండ్రి నగర్ ప్రజలు వీధి కుక్కల గురించి ఆందోళన చెందనవసరం లేదని వాటి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలు బయటకు వెళ్ళినప్పుడు తలిదండ్రులు అప్రమత్తంగా ఉండి వారిపై ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. ఏయే వార్డుల్లో వీధి కుక్కలు అధికంగా ఉన్నాయో గమనించి వాటి సంఖ్య పెరగకుండా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు చేయించేందుకు అన్ని చర్యలు అధికారులు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నగరంలో పందుల బెడద లేకుండా కూడా తగు చర్యలు చేపడతామని చెప్పారు. 51 మంది పందులు పెంపకందారులు ఉన్నారని, ఆదిరెడ్డి భవాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వారందరిని ఒప్పించి నగరం శివారు ప్రాంతాలకు తరలించేలా చర్చలు జరిపామని, కాని నాటి వైసీపీ ప్రభుత్వం సరిగా స్పందించలేదని దాంతో వారికి తమపై కూడా నమ్మకం పోయిందని చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున పందుల సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నగరంలో ప్రైవేటు ఆసుపత్రి వద్ద రోడ్డుమీద వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, కొన్ని ఆసుపత్రులకు సెల్లార్లు లేవని ఓ విలేకరి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకు రావడంతో ఈ సమస్య పరిష్కారానికి రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమం చేపడతామని చెప్పారు. సీఎం సహాయ నిధి ద్వారా 79 మందికి రూ. కోటి 20 లక్షలు అందచేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్రచికిత్సకు రూ.25 లక్షలు కావాలని ఒకరు వచ్చారని దీనిపై సీఎం సహాయ నిధి ద్వారా రూ.10 లక్షలు (ఎల్ఓసి) మంజూరు చేశారని చెప్పారు. ఈ విషయంలోస్పందించి సాయం చేయడానికి ముందుకు వస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా సుమారు 60 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని అవి కూడా త్వరలో మంజూరు అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినూత్న, ఏబిసి సెంటర్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ డాక్టర్ అరుణ దేవి, ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ షేక్ మాదర్సా అలీ, అసిస్టెంట్ ఇంజినీర్ జి షర్మిల పాల్గొన్నారు.

# కార్యకర్తలకు స్ఫూర్తి, ప్రేరణ 'సోము వీర్రాజు'

- ఆయనకు పదవి కార్యకర్తలకు దక్కిన గౌరవం
- కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ
- రాజమండ్రి రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన సోము
- రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్
- ఘనంగా ఎమ్మెల్సీ సోముకు అభినందన సత్కారం
- నగరంలో భారీ ర్యాలీ వేలాదిగా హాజరైన కార్యకర్తలు
- అభివృద్ధి రాజకీయమే నా ఆలోచన : ఎమ్మెల్సీ సోము

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

: పార్టీ పట్ల అంకిత భావం, నిబద్ధతతో పనిచేస్తూ కేంద్ర, రాష్ట్ర మంత్రి స్థాయికి ఎదగిన తనలాంటి ఎంతో మందికి ఎమ్మెల్సీ, బిజేపి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు స్ఫూర్తిగా, ప్రేరణగా నిలుస్తారని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. సోము వీర్రాజు బిజేపి పార్టీ తరపున రాష్ట్రంలో రెండో సారి ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన ఒకే ఒక్క నాయకుడిగా నిలిచిన సందర్భంగా మంగళవారం జిల్లా బిజేపి ఆధ్వర్యంలో ఆయనకు భారీ అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. బిజేపి జిల్లా పూర్వఅధ్యక్షులు బొమ్ముల దత్తు పర్యవేకణలో, జిల్లా అధ్యక్షులు ఫిక్కి నాగేంద్ర ఆధర్యంలో అభినందన సత్కార సభ సందర్భంగా ముందుగా స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద నుండి సభా ప్రాంగణం మంజీరా కన్వెన్షన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. భారీ ఎత్తున బాణాసంచా కాలుస్తూ, పూలదండలు వేస్తూ, పూలు జల్లుతూ సభాప్రాంగణానికి తోడ్కొని వచ్చారు. అనంతరం మంజీరా కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన అభినందన సత్కార సభకు ఫిక్కి నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ పార్టీకోసం, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే కార్యకర్తకు బిజేపిలో ఎంత పెద్ద గుర్తింపు దక్కుతుందో సోముకు పదవి దక్కడమే ఒక ఉదాహరణ అన్నారు. తాను పార్టీలో 30ఏళ్ళగా పనిచేయబట్టే కేంద్రమంత్రి పదవి అవకాశం దక్కిందని, తనను పార్టీలో ప్రోత్సహించిన వారిలో సోము వీర్రాజు ప్రధములు అన్నారు. తనలాంటి ఎంతో మంది శిష్యులు కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవుల్లో ఉన్నప్పటికీ కూడా ఆయనకు పదవి దక్కలేదని ఏనాడు బాధపడకుండా పార్టీకోసం అంకితభావంతో పనిచేశారన్నారు. అందుచేతనే ఎమ్మెల్సీకి ఆయన్ను ఎంపిక చేయడాన్ని పార్టీలో అందరూ స్వాగతించారన్నారు. ఎమ్మెల్సీ కోసం ఆయన ప్రయత్నించలేదని, పదవే ఆయన్ను వెతుక్కుంటూ ఇంటికి వచ్చిందన్నారు. బిజేపిలో పైరవీలకు అవకాశం ఉండదని గుర్తించుకోవాలన్నారు. పార్టీకి మనం పడ్డ కష్టమే మనకు గుర్తింపు నిస్తుందన్నారు. 2024లో పోటీచేసే





అవకాశం రానప్పటికీ పార్టీపట్ల ఏమాత్రం వ్యతిరేకత చూపించడకుండా పనిచేసిన అంకితభావంగల కార్యకర్త సోము అన్నారు. బిజేపిలో గ్రూపు రాజకీయాలు ఉండవని, గ్రూపు రాజకీయాలు చేసే వారికి పార్టీ చరమగీతం పాడుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందులు దుర్గేష్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రాజకీయాల్లో సోము వీర్రాజు తనదైన ముద్ర వేశారన్నారు. తొలినాటి నుండి ఒకే రాజకీయ పార్టీలో ఉండి పనిచేసిన కార్యకర్తల్లో సోము వీర్రాజు ప్రధమ స్థానంలో నిలుస్తారన్నారు. ప్రస్తుతం మోదీ నాయకత్వంలో బిజేపి దేశవ్యాప్తంగా ఉన్నతస్థితిలో ఉందని, అయితే బిజేపికి సరైన గుర్తింపు లేని రోజుల నుండి సోము వీర్రాజు అంకితభావంతో కష్టపడి పనిచేశారన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తను అందలం ఎక్కించిన ఘనత బిజేపికి దక్కుతుందన్నారు. సోము వీర్రాజు స్పందిస్తూ తాను మొదటి నుండి అభివృద్ధి రాజకీయాలను కాంక్షించానన్నారు. బిజేపి దేశాన్ని అగ్రభాగాన్న నిలిబెట్టేందుకు సుదీర్ఘ ప్రణాళికలతో పనిచేస్తుందన్నారు. దేశంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడుపుతుందన్నారు. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించే విషయంలో బిజేపిని ఎవరూ పక్కకు తప్పించలేరన్నారు. తనకు పదవులు కన్నా కార్యకర్తల అభిమానమే ముఖ్యమన్నారు. పార్టీలో తొలి నుండి సీనియర్ నాయకులు వారణాసి సూర్యనారాయణ, చలపతిరావుల అడుగుజాడల్లో ఏవిధంగా పనిచేసినది వివరించారు. తానపై వైసిపి ముద్ర వేయడంపై ఆయన స్పందించారు. గతంలో బిజేపి ప్రభుత్వం వైసిపికి అప్పులు చేయడానికి అవకాశం, పోలవరంకు నిధులు, విశాఖ స్టీల్‌కు నిధులు, రైల్వే జోన్‌లాంటివి ఇవ్వలేదని గుర్తు చేశారు. రానున్న తమిళనాడు ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. అవినీతి రాజకీయాలను బిజేపి ఎన్నడూ ప్రోత్సహించదన్నారు. ఆక్వా కల్చర్ ఎగుమతులు విషయంలో అమెరికా ఆంక్షలు నేపథ్యంలో రాష్ట్రంలోని రొయ్యి రైతుల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ కృషిచేస్తారన్నారు. తనలాంటి ఒక కార్యకర్త నామినేషన్ వేయడానికి పార్టీ రెండు ప్రత్యేక విమానాలను వినియోగించిందంటే, కార్యకర్తకు పార్టీ ఎంతగా విలువను ఇస్తుందో అర్ధం చేసుకోవాలన్నారు. ఈ సభలో ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, ఈశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్‌సి బివిఎన్ మాధవ్, పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వేటకూరి సూర్యనారాయణరాజు, సినీ నటుడు భద్రం, జిల్లా అధ్యక్షులు ఫిక్కి నాగేంద్ర, కంబాల శ్రీనివాస్, బిజేపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ పాకా సత్యనారాయణ, బొమ్ముల దత్తు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బిజేపి కార్యకర్తలు, వివిధ సంఘాల వారు సోము వీర్రాజును పూలదండులు, బొకేలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర రాష్ట్ర నాయకులు ముల్లపూడి రేణుక, నిర్మల, అయినంపూడి శ్రీదేవి, రేలంగి దేవి, పరిమి రాధా, అడబాల రామకృష్ణ, యెనుముల రంగబాబు, గరిమెళ్ళ చిట్టిబాబు, కురగంటి సతీష్, కొంతం కృష్ణ, గుర్రాల వెంకట్రావు,








పన్నాల లక్ష్మిసంతోషి, కొత్తపల్లి గీత, ఆకుల శ్రీధర్, అడపా వరప్రసాద్, బూర రామచంద్రరావు, పడాల నాగరాజు, కందికొండ రమేష్, వీరా వీరాంజనేయులు, ఆర్ఎస్ఎస్ నాయకులు ఓలేటి సత్యనారాయణ, కాపుసంఘం నాయకులు రామినీడి మురళి, చింతం వీరబాబు, వక్కపాటి మురళి, కొత్తపల్లి బాలు, జగదీష్, క్రెడ్కై ప్రతినిధులు బుడ్డిగ శ్రీను, సూరవరపు శ్రీనివాసకుమార్, చల్లా బాల మురళి, అయ్యల గోపి పెద్దఎత్తున బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# శ్రీరామ పట్టాభిషేకంతో ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు






విశాఖపట్నం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఆర్కేబీచ్ పాండురంగాపురం దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ రుక్మిణి సమేత శ్రీ ప్రసన్న పాండురంగ స్వామివారి దేవస్థానంలో గత రెండు రోజులుగా సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు వేడుకగా నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకంతో ముగిశాయి.**

సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సాయి సురేఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ స్కూల్ ఆఫ్ కూచిపూడి వారి ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థినిలు శ్రీరామదాసు సంకీర్తనలకు అన్నమాచార్య సంకీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు . కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ దేవుళ్ళు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ఆలయ అర్చకులు శ్రీరామమూర్తి , సంస్థ అధినేత్రి ఏ భానురేఖ , భక్తులు పాల్గొన్నారు . అనంతరం ఆలయ ఈవో ఏ దేవుళ్ళు కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు .

## అప్పన్న స్వామి కళ్యాణము

# చూతమురారండి



సింహాచలం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఉత్తరాంధ్ర అరాధ్య దైవమైన శ్రీవరహా లక్ష్మీనృసింహస్వామి కళ్యాణం వీక్షించడానికి భక్తులు తరలి వస్తున్నారు . చైత్రశుద్ధ ఏకాదశి మంగళవారము నాడు ఉత్తర రాజగోపురం ఎదురుగా స్వామివారికి కల్యాణ వేదిక ఏర్పాటు చేసి అధికార్లు సన్నాహాలు చేపట్టారు . ముందుగా వేకువజామున స్వామివారిని మేల్కొలిపి పలు ఆరాధన విశేష హెూమములు , బాలభోగం , బలిహరణ కార్యక్రమాలు జరిపారు . మధ్యహ్నం 3 గంటలనుండి కొట్నాల ఉత్సవం తో ప్రారంభం కానున్నది . 4 నుండి 6.30 వరకు ఆరాధన , విశేష హెూమములు , రాత్రి 6.30 నుండి ఎదురుసన్నాహ మహెూత్సవం , ముత్యాల పల్లకిలో అమ్మవారి సేవ 8.15 నుండి 9.30 వరకు రధోత్సవ కార్యక్రమం , 10 గంటలనుండి స్వామి వారి తిరుకల్యాణ మహెూత్సవం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.**

ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె .సుబ్బారావు పర్యవేక్షణలో మహెూత్సవ ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు . భక్తులకు మౌలిక వసతులైన మరుగుదొడ్లు , మంచినీటి సదుపాయం కు అధిక ప్రాధాన్యత నిచ్చి అందుబాటులోకి తెచ్చారు .

ఎండ వేడిని భక్తులు తట్టుకుని విధంగా షామియానాలు ఏర్పాటు చేశారు . అత్యధిక సంఖ్యలో స్వామివారి కల్యాణం వీక్షించడానికి టి.వి.సర్క్యూట్ లను ఏర్పాటు చేసారు . కొండపైన , కొండదిగువున రంగు రంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసారు . కల్యాణ ప్రాంగణం అంతా సకల జాతుల పుష్పాలతో అలంకరించారు . కల్యాణం వీక్షించడానికి షుమారు 50 వేల మంది భక్తులకు ఏర్పాట్లు చేపట్టామన్నారు . కల్యాణం అనంతరం భక్తులకు ముత్యాల తలంబ్రాలు , అక్షింతలు , ప్రసాద వితరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికార్లు తెలిపారు .

# సామజిక సేవ ద్వారానే నిజమైన సంతృప్తి

## ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహారావు



విశాఖపట్నం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**సామజిక సేవ ద్వారానే నిజమైన సంతృప్తి ఉంటుందని ఆంధ్రా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం వర్సిటీ లోని టిఎల్ఎన్ సభా ప్రాంగణం లో సోషల్ వర్క్ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు.**

దీనికి ముఖ్య అతిధి గా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ తో మసలుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. సమాజం లో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు కావాలంటే ఓర్పు, సమన్వయం, సమయ పాలన ఎంతో ముఖ్యం అన్నారు. సోషల్ వర్క్ విభాగ అధిపతి ప్రొఫెసర్ ఎస్. హరనాధ్ మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావం తో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. పోటీ ప్రపంచం లో రాణించాలంటే విజ్ఞానం తో పాటు సామాజిక స్పృహ కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిధి అధ్యాపకులు డాక్టర్ పుష్ప లత, శ్యాంకుమార్, ఆశాకిరణ్, లక్ష్మరావు, శిరీష, అమిత, సూరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## నిరుద్యోగ యువతకు

# ఉపాధి శిక్షణకు నమోదు



విశాఖపట్నం, ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**మాడుగుల మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధినీ కల్పించడానికి పలు రంగాల్లో శిక్షణ అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి శిక్షణ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో బండారు పాల్గొని మాట్లాడారు.**

18 నుండి 35 సంవత్సరాల వయసున్న విద్యావంతులకు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ అలాగే భోజనం వసతి సౌకర్యాన్ని కల్పించడం ద్వారా శిక్షణను అందించే అనంతరం వివిధ కంపెనీలలో వారికి ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది యువకుల పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం టిడిపి నాయకులు అద్దిపిల్లి జగ్గారావు పుప్పాల అప్పలరాజు ఉండూరు దేవుడు డీజీఎం మహంతి మేనేజర్ కే లోవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు నైపుణ్యాలు, వృత్తిపరమైన మార్గాలపై అకడమిక్ టాక్



విశాఖపట్నం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలలో సోమవారం న్యాయవాదులకు నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన మార్గాలపై అకడమిక్ టాక్ తో పాటు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.**

ముఖ్యఅతిథి విశాఖపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వైద్యుల రవీంద్ర ప్రసాద్, న్యాయవాద వృత్తి మరియు న్యాయవాదులకు అవసరమైన నైపుణ్యాల గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. సీతామాణిక్యం, ప్రొఫెసర్ వి.రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ ఎన్.బి చంద్రకళ, ప్రొ.పద్మావతి, ప్రొ. నాగభూషణ్, డా.పల్లవి పాల్గొని 3 సంవత్సరాల ఎల్ఎల్బి మరియు 5 సంవత్సరాల బిఏ ఎల్ఎల్బి మరియు ఎల్ఎల్ఎమ్ విద్యార్థులకు తమ శు భాకాంక్షలు తెలియజేసారు.

## 23వ తేదీన 5వ జోన్ పరిధిలో

# బహిరంగ వేలం

విశాఖపట్నం ఏప్రిల్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఏప్రిల్ 23, బుధవారం ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.**

మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 23.04.2025, (బుధవారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 6, 8,13, 22, 23, 24, 47, 48, 52, 54, 55, 56, 57, 58, ప్రకాష్ షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణం నెంబర్ 6, సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 14, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1 , 2 , 3 షాప్ లకు మరియు వార్డు నెం 51లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్స్ (హాకర్ మండలం), అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు.

కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# ఆ క్రికెట్ రూల్ మారాలి

## హనుమ విహారి పోస్టు వైరల్

తెలుగు క్రికెటర్ హనుమ విహారి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. క్రికెట్ రూల్స్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందనేది ఆ పోస్టు సారాంశం. ఇంతకీ హనుమ విహారి ఏం పోస్టు పెట్టారు? ఎందుకు డిబేట్‌గా మారనుందనేది తెలుసుకుందాం.



వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ముంబయిపై ఆర్సీబీ 12 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. కోహ్లీ (67), రజత్ పటీదార్ (64), జితేశ్ శర్మ (40లి), దేవదత్ పడిక్కల్ (37) రాణించారు. 150లోపే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆర్సీబీ ఇన్నింగ్స్‌ను రజత్‌తో కలిసి జితేశ్ ముందుకుతీసుకెళ్లాడు. కేవలం 19 బంతుల్లోనే 40 పరుగులు చేశాడు. ఆర్సీబీ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌ను ముంబయి బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వేశాడు. ఈ ఓవర్‌లో జితేశ్ ఐదో బంతికి సిక్స్ కొట్టాడు. ఇక చివరి బంతిని యార్కర్ సంధించాడు. ఎల్బీ కోసం అప్పీలు చేయగా.. అంపైర్ ఔట్ ఇచ్చాడు. ఆ వెంటనే బ్యాటర్లు పరుగు తీశారు. డీఆర్ఎస్ తీసుకోగా.. సమీక్షలో నాటౌట్‌గా తేలింది. అయితే, అప్పటికే బంతి డెడ్‌బాల్‌గా ప్రకటించడంతో.. పరుగు తీసినా దానిని కౌంట్ చేయలేదు. ఇప్పుడు దానిపైనే హనుమ విహారి స్పందించాడు. నాటౌట్ ఇచ్చినప్పుడు అప్పటికే పరుగు తీస్తే దానిని లెక్కలోకి పరిగణించాలని వ్యాఖ్యానించాడు.

### ముంబయిని ఊరించి.. బెంగళూరుకే చిక్కింది

"క్రికెట్‌లో ఓ రూల్‌ను మార్చాల్సిన అవసరం ఉంది. ఆర్సీబీ ఇన్నింగ్స్ చివరి బంతికి జితేశ్ శర్మ(%జీఔవంష్ట్ర ౯ాష్ట్రుతీఝ%) ఔట్ ప్రకటించారు. అతడు రివ్యూ తీసుకున్నాడు. అంపైర్ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతి పడటంతో సమీక్షలో ఔట్ ఇవ్వలేదు. అయితే, ఇక్కడ సమస్య ఏంటంటే.. బ్యాటర్లు తీసిన రన్‌ను కౌంట్ చేయలేదు. ఒకవేళ అంపైర్ నాటౌట్ ఇచ్చి ఉంటే అప్పుడు పరుగును లెక్కలోకి తీసుకొనేవారు. ఇప్పుడీ మ్యాచ్‌లో ప్రభావం చూపించలేదు. అదే రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క బంతికి రెండు పరుగులు అవసరమైనప్పుడు ఇలాంటి పరిస్థితి ఎదురైఉంటే ఏం చేసేవారు. అందుకే, ఈ నిబంధనల్లో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని విహారి పోస్టు పెట్టాడు.

# టమాటాలు అమ్ముకునేవారికే మీకన్నా ఎక్కువ తెలుసు: బాసిత్ అలీ

అన్ని ఫార్మాట్లలో వరుస వైఫల్యాలతో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. టీ20 వరల్డ్ కప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పేలవ ప్రదర్శన చేసింది. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20, వన్డే సిరీస్‌లోనూ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసత్ అలీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీ మీద నిప్పులు చెరిగాడు. ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి కేవలం ఒకే ఒక ఫ్రంట్ లైన్ స్పిన్నర్‌తో ఎలా బరిలోకి దిగారని ప్రశ్నించాడు. అలాగే ప్రస్తుత కోచ్ ఆకిబ్ జావేద్‌ను పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశాడు.



'సెలక్షన్ కమిటీ రాజీనామా చేయాలి. వారికి టీమ్ కూర్పు తెలియదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇప్పటి వరకు వరుస వైఫల్యాలకు అడ్డుకట్ట పడటం లేదు. టమాటాలు అమ్ముకునే వారికే మీ కన్నా ఎక్కువ పరిజ్ఞానం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన టీమ్‌లో స్పిన్నర్లను ఎందుకు తీసుకోలేదని చివరికి వారు కూడా ప్రశ్నిస్తున్నారు' అని బాసత్ అలీ చురకలంటించాడు.

ఇదిలా ఉండగా.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మొహ్సిన్ నక్వీ, పాకిస్థాన్ వరుస ఓటముల నేపథ్యంలో పీసీబీ ఛైర్మన్‌గా తన పదవి నుంచి వైదొలగుతున్నట్లు వస్తున్న వార్తలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సోమవారం ఖండించింది. ఇందులో నిజం లేదని తెలిపింది.

# బ్రావో రికార్డును అధిగమించిన భువీ!

ఐపీఎల్‌లో భువనేశ్వర్‌కుమార్ ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్‌బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ విభాగంలో 183 వికెట్లతో ఇంతకాలం అగ్రస్థానంలో కొనసాగుతున్న బ్రావోను వెనక్కి నెట్టాడు. భువీ ఈ ఫీట్‌ను సోమవారం ఆర్సీబీకి ముంబయి ఇండియన్స్‌కు జరిగిన మ్యాచ్‌లో తిలక్‌వర్మ వికెట్‌ను కూల్చడం ద్వారా సాధించాడు. ఇది తనకు ఐపీఎల్‌లో 184వ వికెట్. ఈ ఐపీఎల్ సీజన్‌లో భువనేశ్వర్ కుమార్‌కిది మూడో వికెట్. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఓవరాల్‌గా మాత్రం మూడో స్థానంలో ఉన్నాడు. చాహల్ (206), పీయూష్ చావ్లా (192) మాత్రమే తనకంటే ముందున్నారు.



### ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్లు వీరే...

184- భువనేశ్వర్ కుమార్ (179 ఇన్నింగ్స్)
183- బ్రావో (158 ఇన్నింగ్స్)
170- లసిత్ మలింగా (122 ఇన్నింగ్స్)
165- జస్ప్రిత్ బుమ్రా (134 ఇన్నింగ్స్)
144- ఉమేష్ యాదవ్ (147 ఇన్నింగ్స్)

'భువనేశ్వర్ కుమార్ నుంచి మనం చాలా నేర్చుకోవచ్చు. అతడు తలవంచుకొని తన టీమ్‌కు తననుంచి ఏం కావాలో అది చేసుకుంటూ వెళ్లిపోతాడు. కానీ అతడికి దక్కాల్సినంత కీర్తిప్రతిష్ఠలు మాత్రం దక్కలేదు' అని మాజీ క్రికెటర్ శ్రీవత్స్ గోస్వామి అన్నాడు.

# ఆర్సీబీ దూకుడు.. రజత్ - కోహ్లీ సారథ్యంలో వ్యత్యాసమదే

## సునీల్ గావస్కర్



గత 17 సీజన్ల నుంచి ఐపీఎల్ వచ్చిందంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానుల నుంచి ప్రతిధ్వనించే మాట 'ఈసారి మనదే కప్'. కానీ, వారి ఆశలను వమ్ము చేస్తూనే వచ్చింది. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలో విజేతగా నిలవలేకపోయింది. ప్రస్తుత ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం రజత్ పటీదార్‌కు నాయకత్వ బాధ్యతలను అప్పగించింది. దీంతో ఎప్పటిలానే ఆ జట్టు అభిమానులు కప్‌పై ఆశలు వదిలేసుకొన్నారు. కానీ, పటీదార్ సారథ్యంలో ఆర్సీబీ దూకుడు ప్రదర్శిస్తోంది. కెప్టెన్ రజత్‌తోపాటు విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, జితేశ్ శర్మ, ఫిల్ సాల్ట్ ఫామ్‌తో పాయింట్ల పట్టికలో టాప్-4లో కొనసాగుతోంది. ఈక్రమంలో విరాట్ కోహ్లీ - రజత్ పటీదార్ సారథ్యంలోని వ్యత్యాసం ఏంటనేది క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ విశ్లేషించాడు.

ఆ క్రికెట్ రూల్ మారాలి
: హనుమ విహారి పోస్టు వైరల్

"పటీదార్ నాయకత్వ బాధ్యతలను స్వేచ్ఛగా నిర్వర్తిస్తున్నాడు. పదిహేడేళ్లుగా ఒక్క టైటిల్ లేకుండా ఆర్సీబీ కొనసాగుతోంది. ఇప్పుడు తమ జట్టు విజేతగా నిలవాలంటే ఏం చేయాలో అర్థమైంది. రిలాక్స్‌గా ఉంటూ రజత్ జట్టును నడిపిస్తున్నాడు. ప్రశాంతంగా ఉండే సారథి. ఈ విషయంలో కోహ్లీ కాస్త అగ్రెసివ్‌గా ఉండేవాడు. ఈసారి ఇతర క్రికెటర్లూ ముందడుగు వేసి తమ అనుభవంతో జట్టు విజయాల్లో భాగస్వాములు అవుతున్నారు. దీనివెనక మేనేజ్‌మెంట్ మద్దతు చాలానే ఉంది. గత సీజన్‌తో పోలిస్తే ఇప్పటికే విరాట్ కోహ్లీ ఆటతీరులో చాలా మార్పు వచ్చింది. లాఫ్టెడ్ షాట్లు కొట్టడంతో కోహ్లీ మరింత ప్రమాదకరంగా మారాడు. తొలి బంతి నుంచే రిస్క్ తీసుకొనేందుకు ప్రయత్నించడం అభినందనీయం. దినేశ్ కార్తిక్ (%ణఱఅవంష్ట్ర ఖుతీష్ట్రఱఎ%) మెంటార్‌గా ఉంటూ యువ క్రికెటర్లతో నిరంతరం మాట్లాడటం.. వారిలో ఉత్సాహం నింపడం బాగుంది. ఇలాంటి వాతావరణం ఉండటం రజత్‌కు కలిసొచ్చింది" అని గావస్కర్ వెల్లడించాడు. స్లో ఓవర్ రేట్ కారణంగా రజత్‌కు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ రూ.12 లక్షలు జరిమానాగా విధించింది.

### రోహిత్ ఇంకాస్త..

"పవర్ ప్లేలో వికెట్లు పడితే ఏ జట్టుకైనా పుంజుకోవడం కష్టమే. రోహిత్ శర్మ వంటి బ్యాటర్ త్వరగా పెవిలియన్‌కు చేరితే లక్ష్య ఛేదనలో కఠినంగా మారుతుంది. అతడి షాట్ సెలక్షన్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి. తొలి ఆరు ఓవర్లలో దూకుడుగా ఉంటూ పరుగులు రాబట్టాల్సి ఉంటుంది. అలాంటప్పుడు రిస్క్ షాట్లను ఆడాలి. అయితే, ప్రతిసారి కూడా వర్కౌట్ కాదు. జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టడం బాగుంది. నిలకడగా 140o కి.మీ.ల వేగంతో బంతులేస్తున్నాడు. ఇలాగే కొనసాగితే కొన్ని మ్యాచుల అనంతరం 150 కి.మీ.ల వేగంతో బౌలింగ్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని సునీల్ గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# చివరిసారిగా.. నేను అప్పుడు ఏడ్చేశా: శ్రేయస్ అయ్యర్



**'చివరిసారిగా ఎప్పుడు బాధ పడ్డారు?' ఈ ప్రశ్నకు భారత క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ భావోద్వేగానికి గురయ్యాడు. ప్రస్తుతం ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇవాళ ముల్లాన్‌పుర్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో పంజాబ్ తలపడనుంది. ఈక్రమంలో 'కాండిడ్ విత్ కింగ్స్' చిట్‌చాట్‌లో శ్రేయస్ ఆసక్తికర విశేషాలు పంచుకొన్నాడు.**

"దుబాయ్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తొలి ప్రాక్టీస్ సెషన్ జరిగింది. చివరిసారిగా నేను ఏడ్చిన రోజు కూడా అదే. నేను సాధన చేస్తున్నప్పుడు బ్యాట్‌కు కనెక్ట్ కావడం లేదు. నాపై నాకే కోపం వచ్చింది. అప్పుడే ఏడవడం ప్రారంభించా. సాధారణంగా నాకు అంత త్వరగా ఏడుపు రాదు. కానీ, అప్పుడు బాధపడటంతో నేనే షాక్‌కు గురయ్యా. ఎందుకు ఇలా బాధపడుతున్నానని అనిపించింది. ఎలా ఆడాలని అనుకున్నానో.. అదే ప్రణాళికతో టోర్నీలో ముందుకుసాగాలని నిర్ణయించుకున్నా. తొలుత నేను సాధన చేసిన పిచ్ కూడా డిఫరెంట్‌గా ఉంది. ఓకే.. పరిస్థితులను త్వరగా అలవర్చుకోవాలని అప్పుడే అనుకున్నా. మ్యాచ్‌ను బట్టి ఆటతీరు మార్చుకోవాలని సర్దిచెప్పుకొన్నా. మొదటిరోజు ప్రాక్టీస్ సెషన్ సమయం ముగిసినా సరే అదనంగా ఇంకొంచెంసేపు సాధన చేయాలనుకున్నా. కానీ, నాకు అలాంటి అవకాశం రాలేదు. అప్పుడు మాత్రం కోపం వచ్చింది" అని శ్రేయస్ తెలిపాడు.

### భారత్ తరపున టాప్ స్కోరర్

ఛాంపియన్స్ ట్రోఫీ ఆసాంతం సెకండ్ డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన శ్రేయస్ అయ్యర్ రెండు అర్ధశతకాలతో 243 పరుగులు చేశాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా రచిన్ రవీంద్ర (263 పరుగులు) టాప్ స్కోరర్. ప్రస్తుతం ఐపీఎల్ 18వ సీజన్‌లోనూ శ్రేయస్ మూడు మ్యాచుల్లో 159 పరుగులు చేశాడు. గత ఐపీఎల్ మెగా వేలంలో అతడిని పంజాబ్ రూ.26.75 కోట్లకు తీసుకున్న సంగతి తెలిసిందే.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# షష్ఠి పూర్తి' లోని ఇరు కనులు కనులు సాంగ్ విడుదలకి తేదీ లాక్




రుపీష్ కథానాయకుడిగా నటించిన 'షష్ఠి పూర్తి' త్వరలోనే విడుదల కానుంది. ఐకానిక్ 'లేడీస్ టైలర్' చలన చిత్ర జత రాజేంద్ర ప్రసాద్ మరియు అర్చన ప్రధాన పాత్రలను చిత్రీకరించారు. తాజాగా ఇప్పుడు మేకర్స్ ఈ సినిమాలోని ఇరు కనులు కనులు సాంగ్ ని ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇళయరాజా కంపోస్ చేసియాన్ ఈ సాంగ్ కి రెహమాన్ లిరిక్స్ అందించగా, ఎస్ పీ చరణ్ తన గాత్రాణి అందించారు. ఈ చిత్రం వివిధ ప్రదేశాలలో ప్రధానంగా రాజమండ్రీ సమీపంలో, గోదావరి ప్రాంతం యొక్క సహజ సౌందర్యాన్ని సంగ్రహిస్తుంది. మా అయి ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మిస్తుండగా, ఇళయరాజా మ్యూజిక్ ని అందిస్తున్నారు.

# 'ఓదెల-2' ట్రైలర్ విడుదల



తమన్నా ప్రధాన పాత్రధారిగా వస్తోన్న 'ఓదెల-2' చిత్రం నుండి తాజాగా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్‌ను బట్టి చూస్తే, 'ఓదెల రైల్వే స్టేషన్' సినిమా చివరిలో వశిష్టను అతని భార్య హెబ్బా పటేల్ చంపేస్తుంది. ఆమె జైలు పాలైన తర్వాత అతను ఆత్మగా మారి, ఊరందరి మీద పగ, ప్రతీకారాలు పెంచుకొని వారందరినీ ఇబ్బంది పెట్టడం మొదలుపెడతాడు. హెబ్బా పటేల్ సోదరి తమన్నా ఊరికి ఇబ్బంది అని తెలిసి, ఆ ఇబ్బందిని దూరం చేయడానికి తిరిగి వస్తుంది. ఏప్రిల్ 17న థియేటర్లలో ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకానుంది.

# ఆఫీసియల్: సెన్సార్ ఫార్మాలిటీస్ క్లియర్ చేసుకున్న 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

ప్రసిద్ధ టీవీ యాంకర్-నటుడు ప్రదీప్ మాచిరాజు ద్వయం నితిన్ మరియు భరత్ దర్శకత్వం వహించిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'లో ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. దీపికా పిల్లి ఈ చిత్రంలో ప్రముఖ మహిళగా నటించారు. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకొని '%ఖ/గూ%' సర్టిఫికెట్ పొందినట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ సినిమాలో ప్రముఖ హాస్యనటులు వెన్నెలా కిషోర్, సత్య, మరియు గెటప్ శ్రీను మరియు ఇతరులు ప్రముఖ పాత్రలలో ఉన్నారు. ఈ చిత్రాన్ని మొంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ సినిమాకి రాధన్ సంగీతం సమకూరుస్తుండగా, ఎంఎన్ బాలరెడ్డి సినిమాటోగ్రఫీ, కోదాటి పవనకల్యాణ్ ఎడిటింగ్‌లు అందిస్తున్నారు. ఈ చిత్రానికి సందీప్ బొల్లా కథ, మాటలు రాశారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




# అల్లు అర్జున్‌కి శుభాకాంక్షలు తెలిపిన రష్మిక

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనపై విషెస్ వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ప్రముఖులు, అభిమానులు బన్నీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా, టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక కూడా అల్లు అర్జున్ కు బర్త్ డే విషెస్ తెలిపారు. "అల్లు అర్జున్ సర్... ఇది మీ పుట్టినరోజు... వేడుకలు చేసుకునే సమయం... నాకు తెలిసి మీరు ఓ రేంజిలో సెలబ్రేట్ చేసుకుని ఉంటారు... అత్యుత్తమంగా ఆస్వాదించి ఉంటారు... ఇది మీకు హ్యాపియెస్ట్ బర్త్ డే కావాలని కోరుకుంటున్నాను... మీకు నా ప్రేమాభిమానాలు" అంటూ రష్మిక ఇన్‌స్టాగ్రామ్ లో స్పందించారు. ఇక విజయ్ దేవరకొండ తాను ఎంతో అభిమానించే అల్లు అర్జున్ కోసం స్పెషల్ మెసేజ్ పోస్ట్ చేశారు. "బన్నీ అన్నా... నీకు హ్యాపీ హ్యాపీ బర్త్ డే. మరింత భారీ విజయాలు సాధించాలని కోరుకుంటూ నా నుంచి నీకు ఆత్మీయ ఆలింగనాలు, ప్రేమాభిమానాలు" అని విజయ్ పేర్కొన్నారు.






# ఈసారి గోదారి కుర్రాడిగా 'మేమ్ ఫేమస్' హీరో.. వైరలవుతున్న టైటిల్ పోస్టర్

'మేమ్ ఫేమస్' సుమంత్ ప్రభాస్ నెక్స్ట్ మూవీ టైటిల్ అనౌన్స్ చేశారు. సుభాష్ చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'గోదారి గట్టుపైన' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇందులో సుమంత్ గోదావరి ప్రాంతానికి చెందిన యువకుడిగా కనిపించనున్నాడు. తొలి సినిమా 'మేమ్ ఫేమస్' తో సూపర్ హిట్ కొట్టాడు యంగ్ హీరో సుమంత్ ప్రభాస్. పల్లెటూరి యూత్ కథా నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో సుమంత్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. కెరీర్ లో మంచి అవకాశాలు రావడం మొదలయ్యాయి. అలా తన రెండవ ప్రాజెక్ట్ రెడ్ పెప్పెట్ నిర్మాణంలో చేస్తున్నాడు. అయితే తాజాగా ఈమూవీ టైటిల్ అనౌన్స్ చేశారు మేకర్స్.

# 25న 'తుడరుమ్'




మోహన్ లాల్ నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్' రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ఆపరేషన్ జావా', 'సౌదీ వెల్లాక' ఫేం తరుణ్ మూర్తి ఈ సినిమాని తెరకెక్కించారు. 15 సంవత్సరాల తర్వాత ఒకప్పటి స్టార్ హీరోయిన్ శోభన, మోహన్ లాల్‌కి జంటగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్‌లాల్ కార్ డ్రైవర్ రోల్ లో కన్పించబోతున్నారు.

# పెళ్లి రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రంభ

## 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తిరుమల వచ్చిన రంభ

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వెల్లడి

## త్వరలో రంభ సెకండ్ ఇన్నింగ్స్!

ప్రముఖ నటి రంభ, తమ 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తన భర్తతో కలిసి మంగళవారం ఉదయం ఆమె శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వాహ వార్షికోత్సవం రోజున స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రంభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "మా పెళ్లి రోజున శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. స్వామివారి దయతో మేమిద్దరం ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు రంభకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రంభ వెంట కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. కాగా, రంభ చాలా కాలం తర్వాత మళ్లీ సినిమాల్లో నటిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీని గురించి ఆమె అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.





TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339